గురుకుల డిగ్రీలో ప్రవేశాలకు స్పాట్

అశ్వారావుపేట రూరల్, జూలై 5: మండలంలోని పెద్దవాగు ప్రాజెక్టులోని తెలంగాణ గిరిజన మహిళా గురుకుల డిగ్రీ కళాశాలలో డిగ్రీ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలకు ఈ నెల 6, 7 తేదీల్లో స్పాట్ కౌన్సిలింగ్ ఉంటుందని ఆర్‌సీవో టి.వెంకటేశ్వరరాజు, ప్రిన్సిపాల్ డాక్టర్ జయ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీఏ, బీకాం (సీఏ), బీకాం(జీ) బీజడ్‌సీ, ఎంపీసీ, ఎంపీసీఎస్ గ్రూపుల్లో ఉదయం 10.00 నుంచి 5.00 గంటల వరకు స్పాట్ కౌన్సిలింగ్ ఉంటుందని వివరించారు. ఇంటర్ ఒరిజనల్ సర్టిఫికెట్స్‌తోపాటు కుల, ఆదాయ, టీసీ, ఆధార్ కార్డు ధ్రువీకరణ పత్రాలు రెండు జతలు, ఎనిమిది పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలతో రావాలని పేర్కొన్నారు. వివరాలకు 79010 97701, 85006 86188, 9381331472 సెల్ నంబర్లలో సంప్రదించాలన్నారు.

ఐటీఐలో ప్రవేశాలకు ఆహ్వానం

మణుగూరు టౌన్, జూలై 5: ప్రభుత్వ–ప్రైవేట్ ఐటీఐలలో రెండోవిడుత ప్రవేశాలకు ఈ నెల 4 నుంచి 15వ తేదీ వరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కన్వీనర్, మణుగూరు ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ బడుగు ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. పూర్తి వివరాలకు 94402 06990 నంబరులో సంప్రదించవచ్చని సూచించారు.

11న తైబజార్ వేలం పాట

ఇల్లెందు, జూలై 5: ఈ నెల 11న తై బజార్ వేలం పాటను నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ బండ యాదగిరి ఒక ప్రకటనలో తెలిపారు. 10వ తేదీ వరకు రూ.10 వేలు చెల్లించి దరఖాస్తు పొందాలన్నారు. 11న సాయంత్రం 4.00 గంటలకు పురపాలక సంఘం కార్యాలయంలో వేలం పాట ఉంటుందని తెలిపారు. ధరావత్ సొమ్ముగా రూ.3,50,000ను కమిషనర్ పేరిట తీసిన డీడీని దరఖాస్తుకు జత చేసి సమర్పించాలన్నారు. వివరాలకు 9666333359 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

రామయ్యకు సర్వాంగ స్వర్ణ కవచాలంకరణ

భద్రాచలం, జూలై 5: బెంగళూరు భక్తులు రూ.5 కోట్లతో తయారు చేయించి సమర్పించిన సర్వాంగ స్వర్ణ కవచాలను శుక్రవారం భద్రాద్రి దేవస్థానంలోని మూలవరులకు అర్చకులు ధరింపజేశారు. స్వామివారికి సుప్రభాతం మొదలుకొని నిత్యపూజలన్నీ జరిపారు. అనంతరం స్వామివారి నిత్యకల్యాణమూర్తులను బేడా మండపానికి తీసుకొచ్చి శాస్త్రోక్తంగా నిత్య కల్యాణం జరిపారు.

కార్మికుల ధర్నా

బూర్గంపాడు, జూలై 5: ఐటీసీ పీఎస్‌పీడీ భద్రాచలం యూనిట్‌లో శుక్రవారం బీఆర్‌టీయూ, సీఐటీయూ, ఐడీఎల్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులు శుక్రవారం జనరల్ షిఫ్ట్ అడ్మిన్ బ్లాక్ వద్ద ధర్నా నిర్వహించారు. సమస్యలను పరిష్కరించాలని, పాత సర్క్యులర్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. యాజమాన్యానికి వినతిపత్రం ఇచ్చారు. నాయకులు పాల్గొన్నారు.

మావోయిస్టులకు వ్యతిరేకంగా పోస్టర్లు

కొత్తగూడెం క్రైం, జూలై 5 : మావోయిస్టులకు వ్యతిరేకంగా కొత్తగూడెం పట్టణంలో వాల్‌పోస్టర్లు వెలిసిన ఘటన శుక్రవారం సంచలనమైంది. వివరాల్లోకెళ్తే.. కొత్తగూడెం పట్టణంలోని రైల్వేస్టేషన్ ఆవరణలోని గోడలతో పాటు, మజీద్ కాంప్లెక్స్ సమీపంలో మావోయిస్టులను వ్యతిరేకిస్తూ అజ్ఞాత వ్యక్తులు వాల్‌పోస్టర్లు అంటించారు. 'మావోయిస్టుల దుశ్చర్యకు ఆదివాసీ యువకుడు మృతి.. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా ముత్వెండి గ్రామానికి చెందిన గడియా(18) మావోయిస్టులు అమర్చిన మందుపాతర పేలి బలయ్యాడు.. గడియా కుటుంబాన్ని అంధకారం చేసిన బాధ్యులెవరు..? ఈ సంఘటనపై ప్రజా సంఘాల మౌనం ఎందుకు..?' అంటూ ముత్వెండి గ్రామస్తులు, గడియా బంధువర్గాల పేరుతో వాల్‌పోస్టర్లు వెలిశాయి. ఈ ఘటనపై త్రీ టౌన్ పోలీసులు విచారణ జరుపుతున్నారు.

మావోయిస్టులకు వ్యతిరేకంగా కొత్తగూడెం పట్టణంలో, కరకగూడెం, ఆళ్లపల్లిలో వెలిసిన పోస్టర్లు

కరకగూడెం, ఆళ్లపల్లిలో..

కరకగూడెం/ఆళ్లపల్లి, జూలై 5: మావోయిస్టులకు వ్యతిరేకంగా కరకగూడెం, ఆళ్ళపల్లి మండలాల్లోని వివిధ గ్రామాల్లో గురువారం అర్ధరాత్రి ఎవరో వాల్ పోస్టర్లు అంటించారు. 'ఎంతమంది అమాయక ప్రజల ప్రాణాలను తీసుకుంటారు? అభివృద్ధికి అడ్డుగా నిలుస్తున్న మావోయిస్టులు గ్రామాల్లోకి రావద్దు. మావోయిస్టుల అరాచకాలకు, పోలీసుల కోసం అమర్చిన మందుపాతరలతో అమాయక ఆదివాసీలు బలవుతున్నారు. నిజ నిర్ధారణ పేరుతో హడావుడి చేసే ప్రజాసంఘాల బాధ్యులు.జ. ఇలాంటి విషయాల్లో మౌనంగా ఉండడం బాదాకరం' అని, వాటిలో ఉంది.

బాధితులకు సత్వర న్యాయం జరగాలి
ఎస్పీ రోహిత్‌రాజు

పోలీస్‌స్టేషన్‌ను సందర్శించి మాట్లాడుతున్న ఎస్పీ రోహిత్‌రాజు

కొత్తగూడెం టౌన్/ కొత్తగూడెం క్రైం, జూలై 5 : పోలీస్‌స్టేషన్‌కు వచ్చే బాధితులకు బాధితులకు సత్వర న్యాయం జరిగేలా ప్రతి కేసులో సమగ్ర విచారణ చేపట్టాలని ఎస్పీ రోహిత్‌రాజు అన్నారు. సుజాతనగర్ పోలీస్‌స్టేషన్‌ను శుక్రవారం ఆయన సందర్శించారు. రికార్డులను పరిశీలించి పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సిబ్బంది తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలని సూచించారు. ఆయన వెంట కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్, ఎస్సీ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, సుజాతనగర్ ఎస్సై జుబేదా, సిబ్బంది పాల్గొన్నారు.

అశ్వారావుపేట సీఐ, కానిస్టేబుళ్లపై అట్రాసిటీ కేసు

చికిత్స పొందుతున్న ఎస్సై శ్రీను (ఫైల్)

అశ్వారావుపేట, జూలై 5: అశ్వారావుపేట ఎస్సై శ్రీరాముల శ్రీను ఆత్మహత్యాయత్నం వ్యవహారంలో సీఐతో పాటు కానిస్టేబుళ్లపై జీరో ఎఫ్ఐఆర్ నమోదైంది. ఎస్సై శ్రీరాముల శ్రీను, జూన్ 30న గడ్డి మందు తాగి ఆత్మహత్యకు యత్నించారు. హైదరాబాద్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆయన భార్య కృష్ణవేణి, హైదరాబాద్ మార్కెట్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. నాలుగు నెలల క్రితం బదిలీపై అశ్వారావుపేట వచ్చిన తన భర్తను సీఐ జితేందర్‌రెడ్డి, కానిస్టేబుళ్లు శివ, సుభాని, పీఎస్ నాయుడు, శేఖర్.. వివిధ రకాలుగా వేధించారని పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చిన సివిల్, భూ వివాదాలపై కూడా కేసులు నమోదు చేయాలని ఒత్తిడి చేసినట్లు తెలిపారు. క్రైం మీటింగ్‌లో ఫైల్స్‌ను ఎస్సై ముఖంపై సీఐ విసిరారని, ఇలా మానసికంగా వేధించారని వివరించారు. తన భర్త ఆత్మహత్యాయత్నానికి సీఐతోపాటు నలుగురు కానిస్టేబుళ్లే ప్రధాన కారణమని ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుతో సీఐ సహా నలుగురు కానిస్టేబుళ్లపై మార్కెట్ పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. తదుపరి విచారణ కోసం కేసును మహబూబ్‌బాద్ టౌన్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేశారు. విచారణ నిమిత్తం జీరో ఎఫ్ఐఆర్ అందినట్లు మహబూబ్‌బాద్ ఎస్సై అరుణ తెలిపారు. ఎస్సై ఆత్మహత్యాయత్నం కేసులో ఇప్పటికే సీఐ జితేందర్‌రెడ్డిని ఐజీ కార్యాలయానికి, నలుగురు కానిస్టేబుళ్లను ఎస్సీ ఆఫీసర్‌కు ఉన్నతాధికారులు అటాచ్ చేసిన విషయం పాఠకులకు తెలిసిందే.

'ఎస్సై ఆత్మహత్యాయత్నం కారకులను శిక్షించాలి'

మణుగూరు టౌన్, జూలై 5: అశ్వారావుపేట ఎస్సై, దళిత బిడ్డ శ్రీరాముల శ్రీనివాస్‌ను వేధించి, ఆత్మహత్యకు యత్నించేలా చేసిన సీఐ జితెందర్‌రెడ్డిని, ఇతర సిబ్బందిని ప్రభుత్వం శిక్షించాలని బీఆర్ఎస్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రం సృజన్ కోరారు. ఆయన శుక్రవారం స్థానిక బీఆర్ఎస్ కార్యాలయంలో సమావేశంలో మాట్లాడారు. నాయకులు పద్దం శ్రీను, జక్కం రంజిత్, ఎస్సవ్, రామకృష్ణ, సురేశ్ పాల్గొన్నారు.

ధరణి పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి: ఆర్డీవో

దుమ్ముగూడెం, జూలై 5: ధరణి ప్రక్రియను వేగవంతం చేయాలని భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు సూచించారు. మండల కేంద్రమైన లక్ష్మీనగరంలోని తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాలను శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ధరణి పోర్టల్‌కు సంబంధించిన వివరాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ధరణి పెండింగ్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ చంద్రశేఖర్‌కు సూచించారు. ఆర్ఐలు లక్ష్మయ్య, ఆదినారాయణ, సీసీ రాంనాయక్, సీనియర్ అసిస్టెంట్ అబుకా రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

'పాఠశాలలు, వసతిగృహాల్లో అడ్మిషన్లు భర్తీ చేయండి'

సమావేశంలో మాట్లాడుతున్న ఐటీడీఏ పీవో రాహుల్

భద్రాచలం, జూలై 5: గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు, గురుకుల పాఠశాలలు, వసతిగృహాల్లో నిర్దేశిత లక్ష్యం ప్రకారం అడ్మిషన్లు పూర్తి చేయాలని ఐటీడీఏ పీవో రాహుల్ సూచించారు. ఇంకా ఏమైనా సీట్లు మిగిలి ఉంటే వాటి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఐటీడీఏ ఇంజినీరింగ్, ట్రైబల్ వెల్ఫేర్, పీవీటీజీ, గురుకులాల అధికారులతో ఐటీడీఏ సమావేశ మందిరంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం తయారు చేసేందుకు కుక్‌లకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. విద్యార్థులకు యూనిఫాం కుట్టించడానికి ఎస్‌హెచ్‌జీ గ్రూపులను సంప్రదించాలని, యూనిఫాంను త్వరగా తయారుచేయించి విద్యార్థులకు పంపిణీ చేయాలని ఆదేశించారు. ఐటీడీఏ అధికారులు డేవిడ్ రాజ్, మణెమ్మ, తానాజీ, వెంకటేశ్వరరాజు తదితరులు పాల్గొన్నారు.

లిటిల్‌ఫ్లవర్స్ జూనియర్ కాలేజ్
2024 ఇంటర్ ఫలితాలలో రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయి మార్కులతో
State Top MPC 468/470 MD. Sana Thabassum H.T.No. 2444303005
State Top MPC 468/470 D. Mokshitha H.T.No. 2444303710
State Top MPC 468/470 N. Likitha H.T.No. 2444301989
State Top BIPC 438/440 Vonteddu Glory H.T.No. 2444303023
State Top CEC 489/500 MD. Arshiya Sultana H.T.No. 2444301006
MPC, BIPC, CEC, HEC, MEC EM & TM
అత్యధిక మార్కులు పొందుతున్నవి
మెడికల్ కాలనీ, భద్రాచలం
Cell: 9866810122, 9121183410

IN THE COURT OF THE PRL.JUNIOR CIVIL JUDGE AT KOTHAGUDEM.
O.S.No. 133 OF 2024
Between :
Priyanka Naresh Passi ..Plantiff
AND
1. Indrabai Passi
2. Bharath Lal Passi
3. To whomsoever it may concern ...Defendents
NOTICE
To,
D3: To whomsoever it may concern
In the above case is posted on 31-07-2024 for your appearance, as per the order of the Prl.Junior Civil Judge at Kothagudem. Therefore, you are hereby inform at appear before the above said court on 31-07-2024 at 10:30 AM, either in person or through your counsel, else matter will be heard in your absence.
Hence this notice
By order of the court
ADAPALA MAHALAXMI
Advocate - Notary
Kothagudem.
Kothagudem Dt:04-07-2024
Cell : 9440116237

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds
WANTED
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ని చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం జీతం 16K to 18K ఏజెంట్ కమిషన్ 6K. 9640258899, 9640468899.
NT-325758
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించ కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

తాలిపేరు నుంచి నీటి విడుదల

తాలిపేరు ప్రాజెక్టు నుంచి విడుదలవుతున్న నీరు

చర్ల, జూలై 5 : మండలంలోని తాలిపేరు ప్రాజెక్టు కొత్త నీటితో కళకళలాడుతున్నది. నిన్న, మొన్నటివరకు వెలవెలబోయిన రిజర్వాయర్‌లోకి అడపాదడపా కురుస్తున్న వర్షాలతో నీరు వచ్చి చేరుతున్నది. ఎగువప్రాంతం ఛత్తీస్‌గఢ్ అడవుల నుంచి వర్షపు నీరు చేరడంతో ప్రస్తుత నీటిమట్టం 69.55 అడుగులకు చేరింది. పూర్తిస్థాయి నీటి మట్టం 74 అడుగులు కాగా అధికారులు ఎనిమిది గేట్లు పూర్తిగా ఎత్తి 2,816 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు.

పురుగుమందు తాగిన వ్యక్తి.. చికిత్స పొందుతూ మృతి

పర్ణశాల, జూలై 5: కుటుంబ కలహాల నేపథ్యంలో దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్ ఆవరణలో గురువారం మధ్యాహ్నం పురుగుమందు తాగిన వ్యక్తి.. చికిత్సపొందుతూ శుక్రవారం మృతిచెందాడు. పోలీసుల కథనం ప్రకారం.. మండలంలోని కాశీనగరం గ్రామానికి చెందిన భార్యాభర్తలు చింతం ఎబినేజర్, సలోమి నిత్యం గొడవలు పడుతున్నారు. సుమారు ఆరు నెలలు ఇద్దరూ వేర్వేరుగా ఉంటున్నారు. ఈ క్రమంలో భార్య సలోమి సత్యనారాయణపురంలోని తన పుట్టింటికి వెళ్లిపోయింది. పొదుపు సంఘం నగదు కోసం గురువారం ఆమె కాశీనగరం వచ్చింది. ఆ సమయంలో సలోమిని చూసిన ఆమె భర్త ఎబినేజర్.. ఆమెతో గొడవపడ్డాడు. అమెను అక్కడే తిట్టి కొట్టాడు. దీంతో సలోమి దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్‌కు వచ్చి భర్త ఎబినేజర్‌పై ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేశారు. తనపై భార్య కేసు పెట్టిందని తెలుసుక్కు ఎబినేజర్ గురువారం మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో పోలీసు స్టేషన్‌కు వచ్చాడు. కొద్దిసేపటి తరువాత మూత్రవిసర్జన కోసమని చెప్పి బయటకు వెళ్లాడు. అప్పటికే తన బైక్ సీటు కవర్‌లో ఉంచిన పురుగుమందు తీసి తాగాడు. విషయాన్ని గమనించి బంధువులు, పోలీసులు వెంటనే అతడిని దుమ్ముగూడెం ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉందని చెప్పడంతో వెంటనే భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లారు. మరింత మెరుగైన వైద్యం కోసం అక్కడే ఉన్న ఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లారు. కాగా, చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం అతడు మృతిచెందాడు. మృతుడి అన్న చింతం జాన్‌వెస్లీ ఫిర్యాదు మేరకు ఎస్సై కేశవ్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

డీఎస్పీపై ఎస్పీకి ఫిర్యాదు

కొత్తగూడెం క్రైం, జూలై 5 : విలేకరిపై చేయి చేసుకున్న కొత్తగూడెం డీఎస్పీపై చర్యలు తీసుకోవాలంటూ టీయూడబ్ల్యూజే నాయకులు శుక్రవారం ఎస్పీ రోహిత్‌రాజుకి ఫిర్యాదు చేశారు. ఓ ఫిర్యాదు విషయంలో న్యాయం కోరేందుకు డీఎస్పీ కార్యాలయానికి వెళ్లిన విలేకరిని(నమస్తే తెలంగాణ కాదు) దుర్భాషలాడి, చేయి చేసుకున్నారని టీయూడబ్ల్యూజే నాయకులు ఆరోపించారు. జర్నలిస్టులపై దాడులు సరికాదని, కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్‌పై చర్యలు తీసుకోవాలని చంద్ర నర్సింహారావు, వట్టికొండ రవి, కె. ఈశ్వర్, మోటమర్రి రామకృష్ణ, వహీద్ తదితరులు ఎస్పీని కోరారు. ఈ విషయమై డీఎస్పీని వివరణ కోరగా ఓ కేసు విషయంలో భార్యాభర్తలకు కౌన్సిలింగ్ నిర్వహిస్తుండగా అతడు మధ్యలో కలుగజేసుకోవడంతో కేవలం మందలించానని, చేయి చేసుకోలేదని తెలిపారు. ఆ సమయంలో సదరు వ్యక్తి విలేకరని తనకు తెలియదన్నారు.

ఇండియా అథ్లెటిక్స్ క్యాంపునకు గిరిజన విద్యార్థిని

ఓవరాల్ చాంపియన్‌షిప్ ట్రోఫీతో పడిగె ఇందు, పాఠశాల ప్రిన్సిపాల్ దేవదాస్ తదితరులు

భద్రాచలం, జూలై 5: మారుమూల ఏజన్సీ ప్రాంతానికి చెందిన పడిగె ఇందు తన నైపుణ్యంతో ఏకంగా భారత కోచింగ్ క్యాంపునకు ఎంపికైంది. భద్రాచలం గిరిజన గురుకులంలో ప్రస్తుతం పదో తరగతి చదువుతున్న ఇందుకు చిన్నప్పటి నుంచే క్రీడలంటే మక్కువ. అనేక పోటీల్లో ప్రతిభను చాటింది. ఇటీవల రాజస్తాన్‌లో జరిగిన నేషనల్ ఆథ్లెటిక్స్ మీట్‌లో వివిధ విభాగాల్లో సత్తా చాటింది. ఎన్ఐడీజేఏ ఎం–24 కోచింగ్ క్యాంపుకు ఎంపికైంది. దేశంలోని కేవలం ఐదు రాష్ట్రాల్లో మాత్రమే ఈ క్యాంపులు ఉన్నాయి. అందులో భోపాల్ కోచింగ్ క్యాంపుకు ఇందు ఎంపికైంది. తెలంగాణ నుంచి అండర్–14 విభాగంలో ఈ అవకాశాన్ని పొందిన ఈమె.. 15 రోజులపాటు అక్కడే శిక్షణ పొందనుంది. చదువుతోపాటు క్రీడల్లోనూ రాణిస్తున్న ఈమె.. ఈఎంఆర్ఎస్ జాతీయ పోటీల్లో చాంపియన్‌గా నిలవడం గమనార్హం. కిన్నెరసాని, ఉట్నూరులలో జరిగిన ఇంటర్ సొసైటీ లీగ్ క్రీడా పోటీల్లో అండర్ – 14 విభాగంలో ఇండివీడ్యుయల్ ఓవరాల్ చాంపియన్‌షిప్ గెలుచుకుంది. కాగా, లక్ష్మీదేవిపల్లి మండలం గట్టుమల్లె గ్రామానికి చెందిన ఇందు.. భోపాల్ క్యాంపునకు ఎంపికకావడం పట్ల భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్, గిరిజన గురుకులాల ఆర్సీవో తుమికి వెంకటేశ్వరరాజు, ఇతర అధికారులు హర్షం వ్యక్తం చేశారు.

బొగ్గు గనులను సింగరేణికే కేటాయించాలి

కొత్తగూడెం సింగరేణి, జూలై 5 : సింగరేణి ప్రాంతంలోని కొత్త బొగ్గు గనులను సింగరేణికే అప్పగించాలని డిమాండ్ చేస్తూ సింగరేణి కాలరీస్ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆంతోటి నాగేశ్వరరావు నాయకత్వంలో హెడ్డాఫీస్ ఎదుట ఒక రోజు నిరాహార దీక్ష చేపట్టారు. దేశవ్యాప్తంగా త్వరలో నిర్వహించబోయే బొగ్గు బావుల వేలం జాబితా నుంచి సింగరేణిలో ఉన్న శ్రావణపల్లి బొగ్గు బావిని తొలగించి నామినేషన్ పద్ధతిలో సింగరేణికి శ్రావణపల్లిని కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రిటైర్డ్ జీఎం అందెల ఆనందరావు, ఎంవీ రావు, బందెల విజేందర్, మధుసూదన్‌రావు, చక్రపాణి, శ్రీనివాస్, భద్రయ్య, వెంకటేశ్వర్లు, సురేష్, శ్రీనివాస్, కుంచం వెంకటేశ్వర్లు, బి.రామారావు, ఎం.మురళికృష్ణ, నాగరాజు, తోట రవి, జి.శ్రీనివాస్, కేశవరావు, ఈశ్వర్‌లాల్, మంద హనుమంతరావు, గుడివాడ సీతారామరాజు, సమ్మయ్య, ప్రవీణ్‌కుమార్, మురళి, సుమన్, శివదర్శన్ పాల్గొన్నారు.

భద్రాద్రి రామయ్య సేవలో ఎస్పీ తల్లిదండ్రులు

భద్రాచలం, జూలై 5ఎస్పీ రోహిత్‌రాజ్ తల్లిదండ్రులు : భద్రాచలం సీతారామచంద్రస్వామివారిని శుక్రవారం దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన వారు.. ముందుగా ధ్వజస్తంభం వద్ద నమస్కరించుకొని అంతరాలయంలోని మూలవరుల వద్ద ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఉపాలయాలను సందర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. వారి వెంట పట్టణ సీఐ సంజీవరావు, బ్లూకోల్ట్స్ కానిస్టేబుల్ ప్రసాద్ తదితరులు ఉన్నారు.

ధరణి పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి

దుమ్ముగూడెం, జూలై 5: ధరణి ప్రక్రియను వేగవంతం చేయాలని భద్రాచలం ఆర్డీవో దామోదర్‌రావు సూచించారు. మండల కేంద్రమైన లక్ష్మీనగరంలోని తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాలను శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ధరణి పోర్టల్‌కు సంబంధించిన వివరాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ధరణి పెండింగ్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ చంద్రశేఖర్‌కు సూచించారు. ఆర్ఐలు లక్ష్మయ్య, ఆదినారాయణ, సీసీ రాంనాయక్, సీనియర్ అసిస్టెంట్ అబుకా రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

కొరకట్‌పాడులో పోలీసుల తనిఖీలు

చర్ల, జూలై 5: మావోయిస్టు ప్రభావిత ఆదివాసీ గ్రామమైన కొరకట్‌పాడులో పోలీసులు శుక్రవారం కార్డ్ అండ్ సెర్చ్ తనిఖీలు చేపట్టారు. కొరకట్‌పాడు గ్రామంలోని ప్రతి ఇంటినీ పోలీసులు తనిఖీ చేశారు. అనంతరం ఆదివాసీలతో మాట్లాడుతూ.. వర్షాకాలం ప్రారంభమైనందున జ్వరాలు ప్రబలే ప్రమాదం ఉందని అన్నారు. అందుకని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. గ్రామంలోని 40 కుటుంబాల వారికి దోమతెరలు పంపిణీ చేశారు. అలాగే, గ్రామంలోకి కొత్తవారు ఎవరైనా వస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. సీఐ రాజువర్మ, ఎస్సై నర్సిరెడ్డి, సీఆర్‌పీఎఫ్, స్పెషల్ పార్టీ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

'విభజన' సమస్యలు పరిష్కరించాలి

భద్రాచలం, జూలై 5: హైదరాబాద్‌లో శనివారం సమావేశం కానున్న తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు విభజన సమస్యలను పరిష్కరించాలని టీం సజీవ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు, బీఆర్ఎస్ నాయకుడు చంద్రకాంత్‌నాయక్ అన్నారు. భద్రాచలంలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర విభజన అనంతరం భద్రాచలం పట్టణం తీవ్రంగా నష్టపోయిందని గుర్తుచేశారు. ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు భద్రాచలంపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఏపీలో విలీనమైన పిచుకలపాడు, గుండాల, ఎటపాక, పురుషోత్తపట్నం, కన్నాయిగూడెం గ్రామ పంచాయతీలను తెలంగాణలో కలిపి భద్రాచలం అభివృద్ధికి తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు.

వ్యవసాయ క్షేత్రంలో శిక్షణ

దమ్మపేట, జూలై 5: మండలంలోని మందలపల్లి దేవరపల్లి హరికృష్ణ వ్యవసాయ క్షేత్రంలో దేశీ సభ్యులకు శుక్రవారం క్షేత్ర స్థాయి శిక్షణ కార్యక్రమం జరిగింది. మొత్తం 40 ఎకరాలకుగాను 20 ఎకరాల్లో పామాయిల్, 10 ఎకరాల్లో కొబ్బరి, కోకో, 10 ఎకరాల్లో వరి పంటను హరికృష్ణ సాగు చేస్తున్నారని ఫెసిలిటేటర్ డేవిడ్ జయపాల్‌రావు వివరించారు. వరి సాగు చేస్తున్న భూమిలో జనుము, జీలుగు వంటి పచ్చి రొట్ట పైర్లను వేస్తున్నట్లు హరికృష్ణ తెలిపారు. సేంద్రియ పద్ధతిలో తక్కువ ఖర్చుతో మంచి దిగుబడులు సాదిస్తున్నట్లు వివరించారు.

వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి

ఆళ్లపల్లి, జూలై 5: వ్యాధులు ప్రబలకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని డీఆర్‌డీఏ పీడీ విద్యాచందన ఆదేశించారు. ఆమె శుక్రవారం మండలంలో ఆకస్మికంగా పర్యటించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అధికారులతో సమావేశమయ్యారు. మండలవ్యాప్తంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. పారిశుధ్య పనులు చేపట్టాలని, నీరు నిల్వ ఉండకుండా చూడాలని చెప్పారు. ఎంపీవో/ఇన్‌చార్జ్ ఎంపీడీవో బత్తుల శ్రీనివాస్, మండల స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో 8మంది ఎస్సైలకు స్థానచలనం

కొత్తగూడెం క్రైం, జూలై 5 : జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లు, విభాగాల్లో విధులు నిర్వర్తిస్తున్న 8మంది ఎస్సైలకు స్థానచలనం కల్పిస్తూ ఎస్పీ బిరుదరాజు రోహిత్‌రాజు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. కొత్తగూడెం టూ టౌన్ ఎస్సైగా విధుల నిర్వర్తిస్తున్న ఈ. రాజేష్‌ను బూర్గంపాడు పోలీస్ స్టేషన్(పీఎస్) స్టేషన్ హౌజ్ ఆఫీసర్(ఎస్‌హెచ్ఓగా), సీసీఎస్–2 ఎస్సైగా విధుల నిర్వర్తిస్తున్న ఈ. రాజ్ కుమార్‌ను ఏడూళ్ల బయ్యారం పీఎస్ ఎస్‌హెచ్ఓగా, బూర్గంపాడు పీఎస్ ఎస్‌హెచ్ఓగా విధులు నిర్వర్తిస్తున్న కె. సుమన్‌ను సీసీఎస్–2 ఎస్సైగా, ములకలపల్లి పీఎస్ ఎస్‌హెచ్ఓగా విధులు నిర్వర్తిస్తున్న ఎం. రాజ మౌళిని గుండాల పీఎస్ ఎస్‌హెచ్ఓగా, వీఆర్‌లో ఉన్న బి. రంజిత్‌ను మణుగూరు ఎస్సై–2గా, ఏడూళ్ల బయ్యారం పీఎస్ ఎస్‌హెచ్ఓగా విధులు నిర్వర్తిస్తున్న టి. వెంకటప్పయ్యను దుమ్ముగూడెం పీఎస్ ఎస్సైగా, దుమ్ముగూడెం ఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్న పి. కేశవరావును వీఆర్‌కు, గుండాల పీఎస్ ఎస్‌హెచ్ఓగా విధులు నిర్వర్తిస్తున్న కె. రాజశేఖర్‌ను ములకలపల్లి ఎస్‌హెచ్ఓగా బదిలీ చేశారు.

హత్యాయత్నానికి పాల్పడిన మహిళ అరెస్ట